కథ

# శోభనం స్పెషలిస్ట్

కె.కె. రఘునందన

''ముద్దు పెట్టుకున్నా... ముచ్చటగా ఉండాలిగాని, మొరటుగా ఉండ కూడదు సిద్ధూ!...'' అంది తన మీదకి ఎగబ్రాకుతూ కసుక్కున క్రింద పెదవిని అందుకుని కొరికిన సిద్ధార్థతో.

''నువ్వు బింబోష్టివి... అంటే ఎర్రటి పెదాలు కలదానివి... వేయి మందిలో ఏ ఒక్కరికో గాని ఇటు వంటి పెదవులుండవు. అది ఏ భర్తకో అదృష్టం కొద్దీ లభిస్తాయి...'' మరోసారి తన పెదవులతో కలిపాడు సిద్ధార్థ.

జివ్వున నరాలు లాగాయి అరవిందకు. ఒళ్ళంతా సవరదీస్తున్నట్టుగా అనిపించి తమకంతో అల్లుకు పోయింది. అతని బాహు యుగళి ఆమె పాలిట కౌగిలిగా మారింది.

సిద్ధార్థ ఏమేమో చేసేస్తుంటే ఆమె ఏమేమో అయిపోతోంది. ఎవరికీ అందని అనుభవాలు ఆమె మాత్రమే అందుకుంటున్నట్లుగా భావించి పులకించి పోతోంది.

ఊరించే నాభి మీంచి చేయి జారి సైకత తీరం లాటి పలుచటి పొట్ట దిగువ కుచ్చెళ్ళ చాటున చేరగా.

''ఇదిగో సిద్ధూ... నువ్వు నన్ను చంపేస్తున్నావు...'' ఇంకా ఆరని మంట, తీరని దాహం సిద్ధార్థను కరచుకుపోయేలా చేస్తున్నాయి.

''సిద్ధూ! సిద్ధూ...! నన్ను... నన్ను...'' ఒక్కసారి ఉలిక్కిపడింది అరవింద. బంగారం లాంటి ఊహ చెల్లాచెదురైంది.

కలలోని అద్భుతమైన ఆ అనుభవం నిజంగా ఎదురైతే.... ఎంతో అమోఘం. కాని, ఆ అనుభవం రాను రానంటూ దూరంగా జరిగిపోతోంది.

ముహూర్తాల పేరుతో కొంతకాలం నానుస్తూ వచ్చారు. మరి కొంతకాలం సిద్ధార్థ సెలవుల్లేని కారణాలు. ప్రస్తుతం ముహూర్తమూ కుదిరింది. సెలవులు దొరికాయి.

ఇంక భార్యాభర్తలిరువురూ పడక గదిలోకి ప్రవేశించే శుభ తరుణం ఆసన్నమైందని కొండంత ఆశతో నిరీక్షిస్తూంటే పానకంలో పుడకలా సుందరమ్మ...!?

అయినా ఈ సుందరమ్మ ఎవరని...? అసలీవిడ గారి పెత్తనం ఏమిటంట...? తన శోభనానికి ఈవిడగారు రాకుంటే ఆగిపోవటమా!?

వీళ్ళంతా ఎందుకింత ప్రాధాన్యం యిస్తున్నారని...? కసిగా అనుకుంది అరవింద.

కూతురు అరవింద అవస్థచూసిన రమణమ్మ... ''నీకు తెలీదే పిల్లా సుందరమ్మ గురించి...'' నువ్వుతూ అన్నది.

''సుందరమ్మ లేకుంటే ముహూర్తాలేనా ఆపుకుంటారుగాని ఆమె హాజరు తప్పనిసరిగా ఉండాల్సిందే..'' అన్నది అరవింద పిన తల్లి భార్గవి.

వారి మాటల్లో బయటపడ్డ వివరాలేమంటే...

సుందరమ్మకు 'శోభనాల స్పెషలిస్టు' అని పేరుట. ఎక్కడ పెళ్ళి జరిగినా, శోభనం ముహూర్తానికి ఆమెకు కబురు వెళ్తుంది. అప్పుడామె వచ్చి తన కళా నైపుణ్యం అంతా ఉపయోగించి మరీ పడకటింటిని శోభాయమానంగా, స్వర్గధామంగా తీర్చిదిద్దుతుంది.

ఒకప్పుడు సుందరమ్మ భర్త సన్యాసుల్లో కలిసిపోయాడట. దిక్కు మొక్కులేని ఆమెను అందరూ తమ బంధువుగా ఆదరించారట. పెళ్ళిపనులన్నీ సమర్థవంతంగా చక్కబెడుతుందని పేరొచ్చింది. అయితే ఎలా మొదలైందో గాని శోభనం గది అలంకరణ కూడా మొదలెట్టింది. అప్పటి నుండీ అందరూ సుందరమ్మనే పిలిచే వారు.

అవతలి వారి అవసరాలను కనిపెట్టి డబ్బు పిండే రకం కాదు సుందరమ్మ. రంగం అంతా సిద్ధం చేశాకనే వారిచ్చింది తీసుకునేది.


అంతేకాదు సుందరమ్మ చేత శోభనం గదిని అలంకరింపచేస్తే పండంటి బిడ్డడు పుడ్తాడని, ఆ కుటుంబానికి క్షేమం జరుగుతుందని నమ్మకం కూడా ఏర్పడిపోయింది.

ఇదంతా తల్లిద్వారా అరవింద విన్నప్పటికీ, ఆమె మనసు మనసులో లేదు... ఈవిడగారు ముహూర్తానికి ముందుగా దిగబడాలి... అప్పటి దాకా తనకు పడకటింటి యోగం ఉండదు.

ఈ మధ్యకాలంలో దగ్గర దగ్గరగా పెళ్ళిళ్ళు జరగటం... దగ్గర్లోనే మూఢం ప్రవేశించే రోజులుండడంతో శోభనం ముహూర్తాలు కూడా వరసగానే ఉన్నాయి.

పోనీ సుందరమ్మ ఎవరినైనా సహాయకులను పెట్టుకుంటుందాంటే అదీ లేదు. ఆమె ఒంటరిగానే శ్రమపడి కితాబులు కొట్టేస్తుంది.

ఈ వ్యవహారం అరవిందకు ముళ్ళమీద కూర్చు



న్నంత అసహనాన్ని కల్గించసాగింది.

అసలు ఈ మధ్యకాలంలో సిద్ధార్ధకి ఫోన్ చేయలేదు. తన మెళ్ళో మూడు ముళ్ళు కట్టేసి తన మానాన తాను వెళ్ళిపోయాడు తప్ప పలకరించాలని అతడికీ అనిపించాలి కదా! ఎంతైనా మగటెక్కు!!

అయినా సరే ఉండబట్టలేదు అరవిందకు... తన గజిబిజి మనసుని సేద తీర్చాలంటే సిద్ధార్ధకి ఫోన్ చేయాలి...!!

సెల్ అందుకుంది... కవరేజీ ఏరియాలో లేరంటూ రిప్లై.... అరగంట తరువాత మరల రీడయల్ చేసింది.

''హాయ్... బాగున్నావా! అరూ!'' పలకరించాడు సిద్ధార్ధ.

''ఏం శ్రీవారూ! తమరు ఏ కొండల్లోకో పోయారు... కవరేజ్ ఏరియాలో లేరని ఫోన్ చెబుతూందే...''

''మీటింగ్‌కి హిల్ ఏరియా పోవలసి వచ్చింది. క్రిందకు దిగగానే నీ కాల్... ఏంటి విశేషాలు..''

''నన్నడుగుతారేంటి? మీరే చెప్పచ్చుగా...''

''అంత ఆత్రంగా ఉందా! రెండు రోజులు ఓపిక పట్టలేవా!'' కొంటెదనం ప్రస్ఫుటంగా.

''రెండు రోజులేం ఖర్మ యుగాలైనా ఓపిక పట్టేలా ఉంది పరిస్థితి..''

''ఎందుకా ఆందోళన..''

''మరేం లేదు.. ఎవరో సుందరమ్మట... ఆవిడ గారి చేతుల్లో ఉందిట అంతా''

''ఓహో! సుందరమ్మా... ఆవిడ ఎంతైనా శోభనం స్పెషలిస్టట కదా! మా వాళ్ళకీ ఆవిడ మీద మహానమ్మకం''.



''ఆవిడంటే మీకూ మహా పొంగుగా ఉందే... ఆవిడ గారొచ్చి ఉద్ధరిస్తే గాని మన శోభనానికి దిక్కులేదు..''

''రాకరాక వచ్చే తొలిరేయిని... కళాత్మకంగా తీర్చిదిద్దుతూంటే నీకా తొందరేంటి పిల్లా... కాస్తాగూ... సుందరమ్మ స్పెషాలిటీ.. ఏమిటో తెలుస్తుంది..'' అంతవరకూ ఆగాల్సిందే... ఉంటా.... మళ్ళా గదిలోనే కలుద్దాం'' అని సెల్ కట్ చేశాడు.

ఛీ! ఇతగాడు అదేపాట పాడుతున్నాడు.

రెండురోజుల్లోనే ముహూర్తం. అది సుందరమ్మ గారి రాకతో ముడి పడింది.

***

ఇంకా రెండు మూడు చోట్ల హడావుడి అయినాక గాని సుందరమ్మ రాదని తెలిసి గిజగిజలాడి పోయింది రమణమ్మ.

''ఏమండీ ఓ సారి సుందరమ్మ సెల్‌కి ఫోన్ చేయండీ! అసలే సమయం లేదు'' కంగారెత్తి పోతూ అంది రమణమ్మ.

''మీ తల్లీ కూతుళ్ళిద్దరికీ తెగ ఆదుర్దాగా ఉంది గాని, సుందరమ్మ మాటంటే మాటే... ముఖ్యంగా పెళ్ళిళ్ళ సీజన్ కదా!'' సముదాయించాడు అచ్యుత రామయ్య.

అరవిందకు మాత్రం ఈ వ్యవహారం అంతా చాదస్తంగా అనిపించింది. ఇరువురి శారీరక కలయికకు కావాల్సింది మనస్సులు ఇష్టపడ్డం... అవగాహన చేసుకోవటం... దానికి ముఖ్యంగా ఏకాంత వాతావరణం... అంతే తప్ప పై పై మెరుగులు... డాంబిక ప్రదర్శనలు కాదు... ఏర్పాట్లు ఎన్ని చేసినా మనసులో చీకటి అలుముకుంటే అలంకరణంతా శుద్ధ దండుగే కదా!

ఇలా ఆలోచిస్తున్న కొలదీ అరవింద హృదయం అలివిగాని చికాకుకు గురైంది.

***

''కర్ణుడు లేని భారతం లేనట్లే... సుందరమ్మ లేనిదే శోభనం జరగదు. అంతటి ప్రాముఖ్యం సంత రించుకుంది. ఇంకో విశేషం నీకు తెలీదు. ఆమె స్పెషాలిటీ ఏమిటో తెలుసా...?'' అని అరవింద చెవిలో ఊదింది పినతల్లి భార్గవి.

''ఛీ! అలాంటి అలవాట్లు కూడా ఉన్నాయా! ఈవిడగారి పప్పులు నా దగ్గర ఉడకవు...'' అంది అసహ్యంగా మొహం పెట్టి.

''అదేం కుదరదమ్మా... పెద్దకోటలో యువరాణి గారి శోభనం జరిగినా అదే వైఖరి ప్రదర్శిస్తుంది..'' హాస్యాలాడింది భార్గవి.

''ఆс నువ్వే చూస్తుండు... ఆవిడగారెలా రంగ ప్రవేశం చేస్తుందో... అలా బుద్ధి చెబుతాను..'' అక్కసుగా అంది అరవింద.

''అసలు సుందరమ్మ రంగంలోకి దిగితే అసలు ఎవరూ అనుమానించరు... ఈ విషయంలో ఆమెదే పై చేయి''.

''కానీ, అలా నేను కానిస్తేగా...''

''నీ శోభనం అయినాక తెలుస్తుంది ఆమె ప్రతిభ...'' నవ్వుతూ వెళ్ళి పోయింది భార్గవి.

***

ఎట్టకేలకు సుందరమ్మ దిగింది. ఆమె రాకతో అరవింద తల్లిదండ్రులకు ఊపిరాడింది.

''క్షమించండమ్మా! బులుసు వారింట్లో పిల్లకు, కొమాండూరి వారి పిల్లకు ఏర్పాట్లుచేసి వచ్చేసరికి ఆలస్యమై పోయింది. ఇంకా బృందావనం వారికీ, ఫణిహారం వారికీ చెయ్యాల్సి ఉంది. ఇంతకీ ఎక్కడ మీ పిల్ల...'' అని అంతా చెప్పుకొచ్చి అడిగింది సుందరమ్మ.

అరవింద ఉండే గదిలోకి చకచక నడిచింది. ఆమెను చూస్తూనే దిగ్గున లేచింది అరవింద. అసలే భారీకాయంతో వెడల్పాటి మొహంతో భీకరంగా ఉండే సుందరమ్మ చూపరులకు కాస్త బితుకు పుట్టిస్తుంది.

''ఏయ్ పిల్లా! ఇంక నీ శోభనానికి ఢోకాలేదు. ఇదిగో ఏమిటి అలా డీలాగా కనిపిస్తున్నావు... అయితే ఉండు నీలో నిరుత్సాహం తగ్గటానికి ఓ గుళిక యిస్తాను... అది వేసుకుంటే నీలో నీరసం సైతం ఉవ్వున ఊదేసినట్లవుతుంది'' అని చేతి సంచిలోంచి ఓ గుళిక తీసి ఇచ్చింది.

అరవింద దాన్ని తీసుకుని తలగడ క్రింద పెట్టే యబోయింది.

''ఊహుс! అదేం కుదర్దు... నా ముందే మింగాలి..'' ఒత్తిడి చేసింది సుందరమ్మ.

''నీ కోసమే కదమ్మా! తీసుకో...'' అని నీళ్ళ గ్లాసు అందించింది రమణమ్మ.

''రమణమ్మా! ఇంక నీ పిల్లకేం గాబరాలేదు... ఇక 'ఆ గది' ఎక్కడో చెప్పు... చాలా పనుంది...'' అడిగింది సుందరమ్మ.

''అదిగో ఆ గదిలోనే ఏర్పాట్లు చేయాలి...'' చూపించింది రమణమ్మ.

''ఇంతకీ అటాచ్డ్ ఉందా! లేకపోతే పిల్లలు గిలగిల్లాడతారు...'' అంది లోపలికి అడుగు పెట్టి.

''ఆс ఉంది...! సుందరమ్మా ఎలా అలంకరిస్తావో గాని సూపరెత్తిపోవాలి..'' నవ్వుతూ అన్నది రమణమ్మ.

''నీకెందుకు గాబరా... చిటికెలో చేసెయ్యను.. నీపన్లు నువ్వు చూసుకో..'' అని మూట విప్పడంలో పడింది సుందరమ్మ.

***

శోభనం గది అలంకరణలతో పాటుగా అందులో సమకూర్చాల్సిన వస్తు సామాగ్రికి కూడా తనే పూచీ పడ్తుంది సుందరమ్మ.

ఆత్రేయపురం నుంచి అసలు సిసలైన పూతరేకులు... తాపేశ్వరం నుండి పసందైన కాజాలు, సింహాచలం నుండి ఘుమఘుమలాడే ఫల సంపెంగలు... కాశ్మీరు నుండి కుంకుమ పువ్వు... హైదరాబాదు మార్వాడీల నుంచి అత్తరు సీసాలు తెప్పిస్తుంది.


అగరొత్తులు ఏమేం వాడాలో మార్కెట్‌లో కొనుగోలు చేస్తుంది...

పెళ్ళి కూతురికి తనే స్వంతంగా తలంటి, సాంబ్రాణి పొగ వేసి ఆరబెడుతుంది. సాయంత్రానికి పూల జడ అల్లుతుంది. ఒంటి నిండా అత్తరు పులుముతుంది.

ఆమె నిర్వాకమంతా అరవిందకు తెలిసింది. ఇవన్నీ సుందరమ్మ చేత చేయించుకోవాలంటే ఎంత మాత్రం ఇష్ట పడలేదు. కాని, తల్లి బలవంతంతో కాదనలేక పోయింది.

పాలకు గమ్మత్తైన రుచి రావటానికి ఏదో కలిపి మరగ కాస్తుంది. ఆ కిటుకు ఆమెకే తెలుసు.

ముహూర్తానికి ముందే సిద్ధార్థ తల్లితో సహా వచ్చాడు. అతను సాదాసీదాగా తయారవుతుంటే చూసిన సుందరమ్మ స్వతంత్రించి అతని గదిలోకి దూరి... ''ఏమయ్యా! నువ్వు కుర్రాడివా! కాదా! ఏంటయ్యా ఈ డ్రస్సు... మల్లె పువ్వులాంటి పట్టు చొక్కా తొడుక్కోవాలయ్యా! ఈ పొట్టి జీన్స్ షర్టు కాదు... వేసుకోవాల్సింది రంగు లుంగీ కాదయ్యా... పాల మీగడలా మెరిసిపోయే పట్టు పంచె కట్టుకోవాలయ్యా! మీరెంత కంప్యూటర్స్ చదవచ్చు గాక... కానీ సాంప్రదాయం... సాంప్ర



దాయమేనయ్యా!'' అని సలహా ఇచ్చింది.

దాంతో సిద్ధార్థ అరగంటలో ఆమె చెప్పినట్లుగా తయారయ్యాడు. గబగబ వెళ్ళి అత్తరు పులిమింది.

''ఇంక మీదేనయ్యా రాజ్యం! ఇదిగో ఈ చూర్ణం వేసుకొని పాలు త్రాగు... అలా తెల్ల మొహం వేస్తావే... దీన్ని కపికచ్చు చూర్ణమంటారు... దీని ప్రభావం నా సామిరంగా.. నువ్వే చూస్తావు'' అని సిద్ధార్థను స్పందించేలా అన్నది... సుందరమ్మ.

తరువాత పురోహితుడు తంతునంతా జరిపాడు. అమ్మలక్కలు సైతం అరవింద చుట్టూ చేరారు. వారినందరినీ పంపిచేసింది సుందరమ్మ.

''ఇదిగో అమ్మాయ్! నిదానమే ప్రధానమన్నారు పెద్దలు... నువ్వేం పూసగుచ్చినట్లు నాకు చెప్పనక్కర్లేదులే...'' అని జాగ్రత్తలు చెబుతూ ముసిముసిగా నవ్వింది.

అరవింద తల్లి రమణమ్మ, భార్గవి దగ్గరుండి గదిలోకి పంపారు. ఆ గదిలోకి అడుగుపెట్టిన అరవింద అప్రతిభురాలైంది. రమ్యమైన వాతావరణానికి ప్రతి బింబంలా మెరిసిపోతోంది.

పై కప్పు కనబడకుండా రంగురంగు చీరలతో అలంకరణ... అటకలపై పుస్తకాలు, సామాన్లు కనబడకుండా పూల డిజైన్ కర్టెన్స్... గోడలకు వేలాడుతున్న శృంగార చిత్రాలు... పట్టు పరుపుపై దట్టంగా పరచిన మల్లెలు... నేల జీరాడేలా దోమతెర... పందిరి మంచం నాలుగుకోళ్ళకు వేలాడ్తున్న కనకాంబర దండలు... తలగడపై లవ్‌మార్కులు... నీళ్ళలోంచి కాంతిని వెదజల్లుతున్నట్లుగా నీలి బల్బు సెట్టింగ్.

వెండి పళ్ళెంలో తమల పాకులతో చుట్టిన చిలకలు.

అవన్నీచూసిన అరవిందకు మతిపోయింది. అయితే అరవిందకు మాత్రం అనుమానం దొలుస్తుంది. అది ఆమెకే తెలుసు... అందుకే కలయదిరిగింది.

కాని, ఎక్కడా ఎటువంటి ఆస్కారం లేని కోటలాగా ఉందా గది...

ఆమె వైఖరిని చూసిన సిద్ధార్థ... దగ్గరగా వెళ్ళి చుబుకం ఎత్తి పెదాలపై ముద్దాడాడు.

'అరు! పద పడక మనకోసం వేచి చూస్తోంది' అని మెల్లగా ఆమెను నడిపించుకుంటూ పడకమీద కూర్చున్నాడు.

అంతే ఘల్లుమన్నాయి మువ్వలు...

చూశావా! దటీజ్ సుందరమ్మ... అంటే మాటి మాటికీ

'ఘల్లు ఘల్లా...!' అన్నాడు సిద్ధార్థ.

''ఛీ పోదురూ!' అని పరుపులోకి కూరుకుపోతున్నట్లుగా ఫీలయి వెనక్కి ఒరిగిపోయింది. ఆమెపై అప్రయత్నంగా ఒరిగి పోయాడు సిద్ధార్థ.

సరిగ్గా అప్పుడే అతని చేతికి ఏదో తగిలింది. తీసాడు. అదొక పుస్తకం.... తెరచి చూశాడు.. ''ధర్మపత్నీ! ఈ చిత్రాలను తిలకింపుడు'' అని ఆమె మొహానికి దగ్గరగా ఉంచాడు.

''ఛీ! ఛీ! ఏమిటండీ... ఈ పాడు పుస్తకం..''

''అరేంజ్డ్ బై సుందరమ్మ... ద ఫ్యామస్ శోభనం స్పెషలిస్టు..'' అన్నాడు గొప్పగా.

అరవింద, సిద్ధార్థ లిద్దరూ తరగని ఊసులతో మునిగిపోయారు. నీలికాంతి మత్తు గొల్పుతుంది. ఊదొత్తులు పరిమళాలు మనసుకి హాయిగొలిపేలా వెదజల్లుతున్నాయి.

ఇద్దరికీ పూనకం వచ్చినట్లుగా అయింది.

తమ బట్టలు తమకే బరువనిపించాయి వారికి. పసిపిల్లల కంటే అధ్వాన్నంగా తయారయ్యారు. సయ్యాటకు 'ఘల్లుఘల్లు'లు సాక్ష్యమిచ్చాయి. సరస వేదికను పావనం చేసుకున్నారు.

నిలువుటద్దంలో వారిని వారు చూసుకుంటూ సిగ్గుల మొగ్గలయినారు. ఒకరి ఊపిరి ఒకరిదిగా... ఒకరి కదలిక ఒకరికి సవాలుగా... ముద్దుకి ముద్దు కానుకగా... కౌగిలిలో తామొక్కటిగా.. మూల్గులలో వేర్వేరుగా... నఖదంత క్షతాలలో ప్రతీకారంగా.

ఇలా రకరకాల సంగమ సరాగాలతో తేలియాడారు.

## బాలీవుడ్‌కి వెళ్లను...

### కమలిని ముఖర్జీ



దక్షిణాది అందాల భామలు చాలా మంది బాలీవుడ్ వైపు తమ దృష్టి సారిస్తుంటే...'ఆనంద్' ఫేమ్ కమలిని ముఖర్జీ మాత్రం తాను హిందీ సినిమాలు చేయనని తెగేసి చెబుతోంది. అసిన్, శ్రియ, జెనీలియా ఇలా వరసపెట్టి అందరూ బాలీవుడ్ వైపు అడుగులు వేస్తుంటే తన అడుగులు బెంగాలీ సినిమాల వైపే వేస్తానని అంటోంది కమలిని. బెంగాలీ భామ అయిన కమలిని చేస్తే తెలుగు, తమిళం తర్వాత బెంగాలీ సినిమాలే చేస్తానని స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. 'పోలీస్ పోలీస్'తో తన దశ తిరుగుతుందని ఆమె ఆశపడుతోంది.

ఎందుకింత త్వరగా తెల్లారిందీ అనుకుని నిట్టూర్చారు.

***

అరవింద తమ అమృతప్రాయమైన సుఖాలు, స్పర్శల గురించి తలుచుకుంటూ తన్మయం చెందుతూంది.

''ఏయ్ పిల్లా! ఏంటింకా తమకంగా ఉన్నావు... రాత్రంతా నిద్రలేదు కదూ!... ఇంతకీ ఏం చేశాడే నీ వల్లభుడు'' అడిగింది పిన్ని భార్గవి.

''ఊహూ! నే చెప్పలేను... నాకు సిగ్గు.''

''కానీ! నే చెబుతా విను.. మొదటగా నువ్వు అతన్ని చేరగానే ఓ ద్రాక్ష పండును నీ ఎర్రటి పెదవుల కాన్చి దాన్ని కసుక్కున తన పంటితో కొరికి ఆ పండు రసం నీ పెదాల కారగానే తన నాలుకతో చప్పరించి, ఆనక నోట్లో నోరు పెట్టేసి గిలిగింతలు పెట్టాడని చెప్పనా!! లేక... నాభి మీద చిన్న పుట్టుమచ్చను ముద్దులాడి ఆ దిగువ సైకత తీరంలాంటి ప్రాంతాన్ని ఆబగా తడిమి పైపైకి పోయి ఆ చేతులతో సున్నితంగా పయ్యెదను తొలగించి, పిదప ఎద సంపదపై పెత్తనం చేశాడని పలుకనా! ఒక్కసారి నిలుచున్న పాటుగా అమాంతం తన చేతులతో పైకెత్తి గిరగిరా తిప్పి బెడ్ మీద దబ్బున ఎత్తేసి తను కూడా నీ మీద పడి ఉయ్యాలలూగాడని చెప్పనా!!''

''స్టాప్... స్టాప్... ఇవన్నీ నేను చెప్పకుండానే మక్కికి మక్కిలా చెప్పుకొస్తున్నావు... చిత్రంగా ఉందే..'' ఆశ్చర్యంగా, ఒకింత కోపంగా అన్నది అరవింద.

''బ్రాడ్ కాస్ట్ బై సుందరమ్మ..'' పక పక నవ్వింది భార్గవి.

''సాధ్యం కాదే. నా గదిలో ఎక్కడా అవకాశం లేదు.''

''ఉందని నీకు తెలిస్తేగా... సుందరమ్మ డెకరేషన్ లోనే ఆ కిటుకు ఉంది... కర్టెన్ల సెట్టింగ్ వెనక రహస్యం నీ కింకా తెలీదు...'' మరోసారి నవ్వింది భార్గవి.

''అంటే సుందరమ్మ!!''

''కళ్ళకు కట్టినట్లుగా చెప్పిందావిడే... అందుకే నువ్వు చెప్పకపోయినా..'' భార్గవి పెదాలపై ఇంకా నవ్వు చెదరలేదు.

''అమ్మో! సుందరమ్మా!'' గుండెల మీద చేయేస్కుంది అరవింద.

సుందరమ్మను నిలదీయాలని చూసింది అరవింద.

కాని అప్పటికే ఆమె విశాఖపట్నంలో శ్రీ భాష్యం వారింట శోభనం అలంకరణకి వెళ్ళిపోయిందట!!

*

చిరునామా:
కె.కె.రఘునందన,
రామతీర్థ (పోస్టు), నెల్లిమర మండలం,
విజయనగరం జిల్లా సెల్: 9492620382